www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 30 జులై 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ





ఏటుగట్టు పైనే నివాసం ఉంటున్న టేకిశెట్టిపాలెం వరద బాధితులు

జలదిగ్బంధం

- వరదనీటిలో చిక్కుకున్న పలు లంక గ్రామాలు
- స్తంభించిన జనజీవనం, రాకపోకలు బంద్
- భద్రాచలం వద్ద కొనసాగుతున్న 3వ ప్రమాద హెచ్చరిక



పి.గన్నవరం అక్విడెట్ వద్ద ఉధృతంగా ఉన్న గోదావరి

గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. భద్రాచలం వద్ద మూడో ప్రమాద కొనసాగుతున్న నేపథ్యంలో 'కోనసీమ'లో లంక గ్రామాలు వరదనీటిలో విలవిలలాడుతున్నాయి. పలుచోట్ల కాజేవేలపై నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో లంకల గ్రామాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం



వరద నీటిలో లంక ప్రజల అవస్థ



సఖినేటి పల్లిమండలంలో మునిగిన ఇళ్లు

రాజోలు : గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. వరద ముంచెత్తడంతో లంక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రధాన నదులైన వద్ద గౌతమి, వశిష్ట వైనతేయ గోదావరి పాయలకు వరద పోటెత్తింది. ఇప్పటికే కోనసీమలో దాదాపు 60 లంక గ్రామాల ప్రజలకు పునరావాసాన్ని జిల్లా అధికార యంత్రాంగం సిద్ధచేసింది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అమలాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు జిల్లా లో అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలకు హై అలెర్ట్ ప్రకటించారు.

ఏటిగట్లను తాకిన ప్రవాహం

ధవళేశ్వరం వద్ద ముడో ప్రమాద హెచ్చరిక జారీ చేయగా గోదావరి వరద కోనసీమలో అన్ని ఏటిగట్లను తాకింది. పల్లప్రాంతాలు జలమయ మయ్యాయి. రాజోలు నియోజకవర్గంలోని అప్పనారాముని లంక, టెకిశెట్టిపాలెం ఉన్న నదీపాయపై ఉన్న వంతెన చుట్టూ.. కొత్తలంక కాజ్‌వే పైకి వరదనీరు చేరి.. రాకపోకలు నిలిచిపోయాయి. మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్‌వే పైకి వరద నీరు చేరింది. రాజోలు పరిధిలో ఏటి గట్లు బలహీనంగా ఉన్నచోట ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు. పలు లంక గ్రామాలు ఇంకా ముంపులోనే ఉన్నాయి. దీంతో లంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. వరద తగ్గేందుకు మరో మూడు నాలుగు రోజులు పట్టే అవకాశం ఉంది.

లంక గ్రామాలను ముంచెత్తుతున్న వరద

మామిడికుదురు: వరద భయంతో వైనతేయ, వశిష్ట, గౌతమి, వృద్ధ గౌతమి, నదీ పరివాహక గ్రామాల ప్రజలు భయంతో వణుకుతున్నారు.

వరద ప్రాంతాల సందర్శించిన కలెక్టర్

పి.గన్నవరం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో సుమారు 30 లంక గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. కలెక్టర్ హిమాన్షు శుక్లా వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు , అవసరమైనచోట్ల ఆహార సదుపాయాలు, పడవలు ఏర్పాటు చేశామన్నారు.

మామిడికుదురు, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలంలో పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. జల దిగ్బంధంలో వరద బాధితులు అవస్థలు పడుతున్నా ప్రజాప్రతినిధులు ఏటిగట్లకే పరిమితమై ఏటిగట్టు ఎగువ నిర్మాణ పనులు పరిశీలిస్తున్నారు. ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు జి.పెదపూడి వద్ద ప్రధాన పంటకాలపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరి దేవి అప్పనపల్లి వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

వరద పరిస్థితిపై మంత్రి సమీక్ష

రామచంద్రపురం: కె.గంగవరం మండలంలోని కోటిపల్లి గోదావరి వద్ద మత్స్యకార కాలనీలోనికి వరద నీరు ప్రవేశించింది. వరద నీటి పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ శనివారం కోటిపల్లి లో పర్యటించారు. గోదావరి లో వరద నీరు పెరుగుతున్న దృష్ట్యా అధికారులంతా అప్రమత్తంగా ఉండాల న్నారు.

వరద ప్రాంతాలకు రూ .10 కోట్లు మంజూరు

కోటిపల్లి-సుందరపల్లి మధ్య గల కుమ్మరి సవరం వద్ద బలహీన ఏటి గట్టును మంత్రి వేణు పరిశీలించి అక్కడ జరుగుతున్న రక్షణ పనుల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వరద పరిస్థితి పై సిఎం సహాయ చర్యల కోసం రూ.10 కోట్లు మంజూరు చేశారన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లే పరిస్థితిలేనందున వారికి ఉచిత బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేసేందుకు సిఎంతో మాట్లాడానని అన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అమలాపురం: అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో పల్లిపాలెం రేవు వద్ద గోదావరి వరదను పరిశీలించి ప్రజల అప్రమత్తంగా ఉండాలని మంత్రి పినిపే విశ్వరూప్ సూచించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు

అయినవిల్లి: వీరవల్లిపాలెం పిహెచ్‌సిపరిధిలో ఉన్న వరద ముంపు ప్రాంతాలను మరియు మెడికల్ క్యాంపు లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ పర్యవేక్షించారు.

వరద నీరు చేరకుండా ముందస్తు చర్యలు

అమలాపురంరూరల్ : బండారులంక వల్లూరు వారి కాలనీ సమీపంలో అప్పర్ కౌశిక ఏటి గట్టు గోదావరి నీటి ప్రవాహం వల్ల గండి పడే ప్రదేశంలో శనివారం సర్పంచ్ పెనుమాల సునీత ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేయించారు.

వరద ప్రాంతాల్లో పర్యటించిన ఆర్‌డిఒ

ఐ.పోలవరం: కేశనకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో వరద ముంపునకు గురైన చిన కేశనకుర్రు -ఫిషర్ మెన్ ఏరియాలో నివాసం ఉంటున్న కుటుంబాలవారికి భోజన ఏర్పాట్లు శనివారం ప్రారంభించారు. అమలాపురం ఆర్ డిఒ వసంతరాయుడు భోజనం ప్యాకెట్లను అందజేశారు.


ఆత్రేయపురం: గోదావరి నది ప్రమాద స్థాయిలో వరదనీరు ఏటిగట్లకు తాగడంతో లంక పొలాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. ఉద్యానవన పంటలువరద నీటిలో నానుతున్నాయి.

కాట్రేనికోన: గోదావరి వరద నేపథ్యంలో ముంపుకు గురైన ప్రాంతాలను తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ ఎస్.వెంకట చలం శనివారం పరిశీలించారు, బూలావారిగట్టు దగ్గర ఇరిగేషన్ ఎఇ శివరామ కృష్ణ పర్యవేక్షణలో ఇసుక బస్తాలను సిద్ధం చేశారు.

కపిలేశ్వరపురం: వరద నేపథ్యంలో ఆయాప్రాంతాల్లో అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.



కుమ్మరి సావరం వద్ద ఏటిగట్టు రక్షణ పనుల్లో పాల్గొన్న మంత్రి వేణు



తొండవరంలో రోడ్లపై వరదనీరు



బూలావారిగట్టు వద్ద ఇసుక బస్తాలు సిద్ధంచేస్తున్న దృశ్యం

కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ద్రాక్షారామలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ కమిటీలు ఎఐకెఎంఎస్, సిఐటియూ, ఐఎఫ్‌టియు, ఎపిఆర్‌సిఎస్ పిలుపు మేరకు ఈ సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశానికి అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమాశంకరం అధ్యక్షత వహించారు. ముందుగా భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చీకట్లవెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.బలరాం, ఎపిఆర్‌సిఎస్ జిల్లా నాయకులు వల్లూరి రాజబాబు, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వి. చిట్టిబాబు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బి.సిద్ధు తదితరులు ప్రసంగించారు కార్మికులు దశాబ్దాల పాటు పోరాటం చేసి సాదించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు-కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. మణిపూర్‌లో దమనకాండకు కారకులేన వారిని శిక్షించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని, కేరళ తరహా రైతు రూణ ఉపశమన చట్టం'ను పార్లమెంట్ లో ఆమోదించి రైతుల ఆత్మహత్య లను అరికట్టాలని కోరుతూ విజయవాడలో సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో కార్మిక-రైతు రాష్ట్ర సదస్సునిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పివైఎల్ అధ్యక్షుడు బాలరాజు, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఐ. రమణ, అంబటి కష్ణ, రాజా రెడ్డి, ఎపిఆర్‌సిఎస్, ఎం.సత్యం, చెల్లె సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

బాధిత కుటుంబాలకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బాధిత కుటుంబాలను ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం పరామర్శించారు. ఏడిద గ్రామంలో రామిశెట్టి వీర్రాజు, నెక్కంటి సుశీల లక్ష్మి కాంతం, గుణ్ణం బేబిరావు, పట్టణంలో 5,17,22,25,27 వార్డుల్లో చెరుకూరి వెంకట్రావు, ఏలేటి అమ్మాజీ, అలచంద్ర చిన్నారావు,గోరు సత్యనారాయణ, హాజ్ ఆలీ కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు గుండు వీర తాతరాజు, మేక జేజుబాబు తదితరులు పాల్గొన్నారు.

సతీవియోగంతో బాధపడుతున్న మున్సిపల్ మాజీ ఛైర్మన్ చంద్రు శ్రీ వర ప్రకాష్ కుటుంబాన్ని లయన్స్ క్లబ్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. సరిత మృతికి విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ ఛైర్మన్ కుటు ంబాన్ని పరామర్శించిన వారిలో జెడ్‌సి గుండు వీర తాత రాజు, చెన్నా రాంబాబు, ఎల్.నాగేంద్రబాబు, దాసరి తిరుమలరావు, కర్రి నారాయణరెడ్డి, ఎస్. సూర్యనారాయణ రెడ్డి, సిహెచ్ బాపిరాజు, వి. ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు.

అమలాపురంరూరల్: అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామానికి చెందిన మధుర హరి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనిని శనివారం అమలాపురం టిడిపి మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు పరామర్శించారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు



పరామర్శిస్తున్న మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

వెంకటేశ్వర కళాశాలలో 'ఫేర్ వెల్'

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల్లో శనివారం ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాద్యాయులను పూలమాలల తో ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహరావు, ప్రిన్సిపల్ మనోహర్, వైస్ ఛైర్మన్ కరాటం ప్రవీణ్, ఎమ్‌డి.శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, బి.శ్రీనివాస్, సి.హెచ్ జాన్ పాల్, అనూరాధ,స్నేహిత, శ్రీలక్ష్మి, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

సాగునీటి ప్రాజెక్టుల పట్ల సిఎం జగన్ నిర్లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం

సాగునీటి ప్రాజెక్టుల పట్ల సిఎం జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అమలాపురం మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల.ఆనందరావు విమర్శించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహం వద్ద శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆనందరావు మాట్లాడారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టి పనులు ప్రారంభిస్తే వైసిపి ప్రభుత్వం రివర్ల అనుసంధానంలో కూడా రివర్స్ లో వెళుతున్నారని దుయ్యబట్టారు. రైతుల పట్ల, సాగునీటి ప్రాజెక్టుల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. సిమెంటు..ఇసుక..మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టుల మీద పెట్టి ఉంటే ఉత్తరాంధ్ర ఎంతో అభివద్ధి చెందేదని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. సమావేశంలో నాయకులు, అల్లాడ స్వామినాయుడు,, తిక్కిరెడ్డి నేతాజీ, కర్రి రామస్వామి, పెచ్చేట్టి బాబు, వలవల శివరావు, వెలిగట్ల లక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు దూడ జననం

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని జొన్నాడలో ఒంగోలు ఆవుకు శనివారం అరుదైన పుంగనూరు పెయ్యి దూడ జన్మించింది. జొన్నాడకు చెందిన ఆదర్శ రైతు ఆనెం వెంకన్నకు చెందిన కమతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రైతు వెంకన్న ఒంగోలు ఆవుకు పుంగనూరు సెమన్ క్రాసింగ్ చేయించడంతో పుంగనూరు పెయ్యి దూడ తక్కువ ఎత్తుతో జన్మించిందనితెలిపారు. పశు వైద్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ క్రాస్ సెమన్ చేయడం అది పనిచేసిందని ఇలా అరుదుగా జరుగుతుంటాయన్నారు.



మృతుని కుటుంబానికి వై ఎస్ ఆర్ బీమా అందజేస్తున్న గొల్లలివిల్ల సర్పంచ్ శ్రీ దుర్గ

వైఎస్ఆర్ బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి పంచాయతీ వాడపర్రు లో సహజ మరణం పొందిన వ్యక్తి కుటుంబానికి శనివారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ వై ఎస్ ఆర్ బీమాను అందజేశారు.గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కడిమి రాజు (37) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని భార్య వెంకటలక్ష్మికి బీమా మొత్తం రూ.లక్ష కాగా తక్షణ సాయం కింద రూ.10 వేలు నగదును సర్పంచ్ శ్రీదుర్గ అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు పరమట సత్యనారాయణ,వైసిపి గ్రామ కమిటి అధ్యక్షుడు బడుగు గణేష్,పిఎంసి ఛైర్మన్ దోనిపాటి రమా వెంకటరమణ,జొన్నాడ చిన్ని,దేవరపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు,వెల్ఫేర్ అసిస్టెంట్ బి. శ్రవణ్ వర్మ,వాలంటీర్ మడక అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిముల ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక జామియా మసీదులో మోహర్రం పండుగ సందర్భంగా ముస్లింలు శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మహమ్మద్ గులాం ముర్షిద్ రజ్వి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కరోబాల మైదానంలో అసువులు బాసిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు.



ప్రార్థనలో పాల్గొన్న ముస్లిమ్‌లు




సినారె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

'సినారె' సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-అమలాపురరం

కవి, పద్మభూషణ్ అవార్డుగ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. శనివారం అమలాపురంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక హై స్కూల్ సెంటర్లో గల ఎంఎల్‌సి కార్యాలయంలో జరిగిన డాక్టర్ సి.నారాయణరెడ్డి 92వ జయంతి సభ నిర్వహించారు. ఎంఎల్‌సి సూర్యనారాయణరావు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠకుల హృదయాలను ఆకట్టుకునే అద్భుత శైలి డాక్టర్ నారాయణ రెడ్డిదని అన్నారు. ప్రముఖ కవి, సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి ప్రసంగించారు.కార్యక్రమంఓల ముందుగా సినారె చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో సాహితి అభిమానులు, సినారే అభిమానులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



'వాడపల్లి'లో నిలిచిన ట్రాఫిక్..

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం ఏకాదశి పర్వదినం కావడంతో యాత్రికులు అంచనా మించి యాత్రికులు రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పార్కింగ్ సముదాయం రెండు కిలోమీటర్లు వరకు వాహనాలు నిలిచిపోవడంతో ఆరు గంటలు సమయం పైనే యాత్రకు అవస్థలు పడ్డారు. ఆలయ అధికారులకు యాత్రికులు ఎంతమంది వస్తారని అంచనా లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా యాత్రికులు అనుకూలంగా సౌకర్యాలు కల్పించడంతోపాటు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుడా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు కోరుకుంటున్నారు



పార్కింగ్ వరకు నిలిచిపోయిన ట్రాఫిక్

కేశవ స్వామిని దర్శించుకున్న జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ ఛైర్మన్

ఆత్రేయపురం: ర్యాలీ జగన్మోహిని కేశవ మరియు గోపాల స్వామి వార్ల ఆలయాన్ని శనివారం అమరావతి జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ ఛైర్మన్ జస్టిస్ బులుసు శివశంకర్ వ్యాఘ్రేశ్వర శర్మ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఇఒ కష్ణ చైతన్య ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆశీర్వచనం, ప్రసాద స్వీకరణ స్వామి వారి ఫొటో, చరిత్ర పుస్తకం, శేషవస్త్రం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు.

జగనన్న కాలనీలను సందర్శించిన 'జనసేన'

ప్రజాశక్తి-యంత్రాంగం

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జిల్లాలో పలుచోట్ల ఉన్న జగనన్నకాలనీలను జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు శనివారం సందర్శించారు. జగనన్నకాలనీలో సమస్యలను పరిశీలించారు. వివరాలు ఇవి..

ఉప్పలగుప్తం: వైసిపి ప్రభుత్వం లో జగనన్న ఇళ్లు అంటూ ఆర్భాటాలు చేయడం తప్ప ఆచరణలో ఎక్కడా కనబడడం లేదని జనసైనికులు ధ్వజమెత్తారు. జగనన్న ఇళ్లు పేదల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా గొల్లవిల్లి పంచాయితీ వాడపర్రు ఇందిరానగర్,సరిపల్లి గ్రామాలలో గల జగనన్న కాలనీలను జనసేన పార్టీ నాయకులు సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు.పేదలకు కేటాయించిన కాలనీల్లో ఇళ్ళు నిర్మించక పోవడంతో నీరు నిలిచి దుబ్బు గడ్డి పెరిగిపోయాయని లే అవుట్ లలో పూర్తిస్థాయిలో మట్టి నింపలేదని ఆరోపించారు. జన సైనికులు ఆకుల సూర్యనారాయణ మూర్తి, లింగోలు పండు, గెడ్డం చినబాబు, కొప్పుల నాగమానాస, కంఠంశెట్టి చిన్ని తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పితాని బాలకష్ణ ఆధ్వర్యంలో నడవపల్లి,కొప్పిగుంట దొంతికుర్రు,సత్తమ్మచెట్టు తదితర గ్రామాలలో వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను, కాలనీలా దుస్థితిని పరిశీలించారు. ఇండ్ల స్థలాల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మోకా బాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కాయల బలరాం, పెమ్మడీ గంగాద్రి,నూకల దుర్గబాబు, సలాది హరిబాబు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మామిడికుదురులో వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల మధ్య పాశర్లపూడి లంక, లూటుకుర్రులలో, పి.గన్నవరం మండలం నాగుళ్ళంక గ్రామాల్లో జగనన్న లేఅవుట్ లు వద్ద జనసైనికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం స్పందించి ముంపు ప్రాంతాలలో కాక మెరక ప్రాంతాలలోని నివాస స్థలాలు కేటాయించాలన్నారు. **అమలాపురం రూరల్:** అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో వన్నె చింతలపూడి గ్రామంలో జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలకు కేటాయించిన లేఅవుట్ లో చేపలు పెరుగుతున్న పరిస్థితి ని పరిశీలించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మహదశ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు సందాడి శ్రీనుబాబు, చిక్కం భీముడు,గండి స్వామి,ముత్తాబత్తుల శ్రీను, పిండి రాజా తదితరులు పాల్గొన్నారు.



నాగుల్లంక జగనన్న లే అవుట్‌లో జనసేన పార్టీ నాయకుల నిరసన

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారున రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దండు భరత్ ప్రేమ కుమార్ (15) మల్లేపల్లిలోని తన అమ్మమ్మ ఇంటి నుండి గండేపల్లి బైకుపై వెళుచుండగా మల్లేపల్లి గ్రామ శివారులో వెనుక వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ప్రేమ్ కుమార్‌ను బంధువులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించాడు. కేసు నమోదు చేసినట్లు గండేపల్లి హెడ్ కానిస్టేబుల్ జిఎస్ఎన్.మూర్తి తెలిపారు.

2,450 కేజీల నల్ల బెల్లం స్వాధీనం

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం గ్రామ శివారున సారా బట్టీలపై ఎస్ఇబి సిబ్బంది దాడి చేసి 600 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు. నిందితుడు కాంద్రగుల రామును అరెస్టు చేసి వారి వద్ద నుండి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. నల్ల బెల్లం సరఫరాదారుడైన ముప్పిడి నాగేశ్వరరావు నాయుడు, రాజేష్‌ల గొడౌన్‌లో తనిఖీలు నిర్వహించి 2450 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎస్ఇబి సిబ్బంది జి.సత్యనారాయణ, టి.నిరంజన్‌రావు, హెచ్‌సి శివకుమార్, నాగేంద్ర కుమార్, అప్పారావు గౌస్ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం : ఒకరి అరెస్టు

ప్రజాశక్తి-కాజులూరు

అనధికారికంగా మద్యం తీసుకొచ్చి అమ్మకం జరుపుతున్న బొర్రా వీరబాబుని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ జె.వెంకట భవాని తెలిపారు. శనివారం మండలంలోని కోలంకలో అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి వీరబాబు ఇంటిని తనిఖీ చేశామన్నారు. యానాం నుంచి అక్రమంగా తీసుకొచ్చిన 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వీరబాబును అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. వీరబాబును కోర్టులో హాజరు పరిచినట్లు ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ కుమార్ పాల్గొన్నారు.

ఏలేరు కాలువలో మృతదేహం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం శివారు ఏలేరు కాలువలో పెద్దాపురానికి చెందిన వానపల్లి చిన్న వీర్రాజు (22) మృతదేహం శుక్రవారం ఉదయం లభ్యమయింది. ఎఎస్ఐ సన్యాసిరావు తెలిపిన విరాలు ఇలా ఉన్నాయి. పెద్దాపురానికి చెందిన వానపల్లి వీర్రాజు రొయ్యల ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. గురువారం ఉదయం పనికి వెళ్ళిన వీర్రాజు కనిపించకపోవడంతో తల్లి వానపల్లి పోచమ్మ, బంధువులు వెతికినా ఫలితం లేకపోయింది. సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయి ఉండడంతో అనేక చోట్ల వెతికారు. ఏలేరు కాలవలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభించిందని సమాచారం అందడంతో వచ్చి చూడగా చిన్న వీర్రాజు మతదేహంగా గుర్తించారు. మేనమామ కాకిలేటి శరభయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు ఎఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని కాట్రావులపల్లి గ్రామ శివారున పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3,800 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రామచంద్రయాదవ్‌కు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌కు రక్షణ కల్పించాలని ఆ పార్టీ కార్యకర్తలు ప్రత్తిపాడు సిఐ ఆర్.కిషోర్ బాబుకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకుడు గొంప శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ తిరుపతి నుంచి పుంగనూరు వస్తుండగా మార్గంమధ్యలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మనుషులు 9 గంటల పాటు నిలిపివేశారన్నారు. బిసి, ఎస్‌సి మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని, దౌర్జన్యాలను ఎదుర్కోవాలని ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయ పార్టీ పెట్టారని అక్కసుతోనే అధికార పార్టీ పెద్దలు ఇలా చేస్తున్నారన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో నైదాన రఘు, సానబోయిన కుశరాజు, పక్కుర్తి వెంకటరమణ, రాజారపు చక్రరావు, మురుకుర్తి వినోద్, కొల్లు నానాజీ, కొండల శ్రీను, చిన్నారావు, సాయి ఉన్నారు.

ఏలేశ్వరం ఎంపిపి బుజ్జి గృహ నిర్బంధం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎంపిపి గొల్లపల్లి బుజ్జిని పెద్దనాపల్లిలో ఆయన స్వగృహంలో పోలీసులు శుక్రవారం ఎంఎల్ఎ పెద్దనాపల్లి గ్రామ పర్యటన నేపథ్యంలో గృహనిర్బంధం చేశారు. ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ వ్యతిరేకవర్గ ప్రజాప్రతినిధుల్లో ముఖ్యుడుగా ఉన్న ఎంపిపి గొల్లపల్లి బుజ్జి ఎంఎల్ఎ పర్యటనకు ఆటంకాలు సృష్టిస్తారని ఆయనను గృహనిర్బంధం చేసినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ పెద్దనాపల్లిలో సచివాలయ నిర్మాణాలు పూర్తయ్యి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రారంభించలేదన్నారు. దీనిపై అనేకమార్లు ప్రభుత్వాధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేశామన్నారు. నిర్మాణం పూర్తయిన ఒకటో సచివాలయం ప్రారంభించకుండా ఎంఎల్ఎ రెండో సచివాలయం మాత్రమే ప్రారంభించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారన్నారు.

గోదావరి వరదలతో కలవరం..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి



ఒక వైపు గోదావరి వరదలు... మరో వైపు సీజనల్ వ్యాధులు ప్రజా జీవనంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వారం రోజులుగా వరద ఉధృతి పెరిగిన విషయం విదితమే. వారాంతంలో తీవ్రత మరింత పెరిగడంతో పరీవాహక ప్రాంతాలలో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లోని లంకగ్రామాలు ఇప్పటికే జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో కొద్ది మంది తలదాచుకుంటున్నారు. అక్కడ సౌకర్యాలు, వసతులు పూర్తి స్థాయిలోలేకపోవటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. గతేడాది వరదల అనతరం ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చిన విషయం విదితమే. తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు గోడు వెలిబుచ్చినా ఫలితం లేకపోయింది. బలహీన ఏటిగట్లను గుర్తించి ఆధునీకరిస్తామంటూ ఇచ్చిన హామీలు నీటిమీద రాతలుగా మిగిలాయి. తిరిగి ఏడాది గడిచే నాటికి సమస్య మళ్లీ పునరావృతమైంది. వరద మొదలైన అనంతరం అధికారులు తూతూ మంత్రంగా ఇసుకబస్తాలతో తాత్కాలిక అడ్డుకట్టలు వేస్తున్నారు. అయినప్పటికీ కొన్ని గట్ల వద్ద ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో బలహీన ఏటిగట్లు ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కళ్ల కలకలం

జిల్లావ్యాప్తంగా అంటు వ్యాధులు విజృంభిస్తున్నాయి. కళ్ల కలకల కలవరం మరింత తీవ్ర రూపం దాల్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల సంఖ్యలో బాధితులున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, విద్యాలయాల్లో, హాస్టల్స్‌లలో విస్తృతి మరింత వేగంగా ఉంది. చిన్నారులలో సమస్య తీవ్రత అధికంగా ఉండటతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాలు లేకపోవటంతో ప్రైవేట్ ఆసుపత్రులను, ఆర్‌ఎంపిలను ఆశ్రయిస్తున్నారు. కళ్ల కలకల బాధితులు కనీసం 3 నుంచి 5 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉండాలని కంటి వైద్యులు చెబుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య కూడా గణనీయంగా పెరగడం ఆందోళనకు గురి చేస్తుంది. ఉమ్మడి జిల్లాలోని జిల్లా కేంద్ర ఆస్పత్రుల్లో ఘణనీయంగా రోగుల సంఖ్య పెరుగుతోంది. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో దోమల ఉధృతి పెరుగుతోంది. దీంతో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. పిహెచ్‌సిల్లో వైద్య సదుపాయాలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవటతో రోగులు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని కొందరు వైద్యులు పలు రకాల పరీక్షల పేరుతో ప్రజల జేబులకు చిల్లుపెడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొండ దిగనంటున్న కూరగాయలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. గత నెల రోజులుగా ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విదితమే. టమోటా ధరలు గత నెల రోజులుగా కేజీ రూ.140 చొప్పున, కిలో మిచ్చి రూ.80 చొప్పున జరుగుతున్న విక్రయాలు కొనుగోలుదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.100 మార్కు దిగిరానంటున్నాయి. ప్రతి ఏటా సీజన్‌లో ఉల్లి ధరలు పెరగటం పరిపాటి. ప్రస్తుతం ఆ స్థానాన్ని టమోటాలు భర్తీ చేశాయి. ప్రతి వంటలోనూ వినియోగించే ఈ రెండింటిలో ఏది ధర పెరిగినా వంట గదిలో రోజు గడవటం కష్టమే. అటువంటి ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటడంతో సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ టమోటా కేవలం కొన్ని రైతు బజార్లకే పరిమితం అవుతోంది. కేజీ రూ.50 చొప్పున అక్కడి అధికారులు విక్రయిస్తున్నప్పటికీ గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని కొనుగోలు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ధరలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మణిపూర్ అమానుషాలపై నిరసనలు

మణిపూర్‌లో జరుగుతున్న అమానుష ఘటనలను తక్షణమే అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, క్రైస్తవ సంఘాలు చేపట్టిన ఆందోళనలు ఈ వారంలో మిన్నంటాయి. బిజెపి ప్రభుత్వం అక్కడి దుర్మార్గాలను అడ్డుకోకపోవటంతో సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. అక్కడ జరుగుతున్న అమానుష ఘటనలు సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాప్తి జరుగుతున్నాయి. హృదయ విదారక ఘటనలు ప్రతి ఒక్కరినీ కలిచి వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యహరించి అక్కడి అమానుష ఘటనలను అడ్డుకుని ప్రజలకు రక్షణ కల్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

సాహిత్యానికి సి.నారాయణ రెడ్డి విశిష్ట సేవలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు చేసిన సి.నారాయణ రెడ్డికి అత్యంత ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించిందని గ్రంథాలయ విశ్రాంత అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం సి.నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, వచన కవితలు, గద్య కృతులు, చలనచిత్ర గీతాలు, యాత్ర కథనాలు, సంగీత నత్య రూపకాలు, బుర్రకథలు, గజల్లు, పలు వ్యాసాలను ఆయన రాశారని అన్నారు. ఆయన రాసిన గ్రంథాలు ఇంగ్లీషు, సంస్కృతి, ఫ్రెంచ్, హిందీ, ఉర్దూ, మలయాళం, కన్నడం వంటి భాషల్లోకి అనువాదం అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీకి నిధులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-అన్నవరం


వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ కుమార్ రాజా

అన్నవరం గ్రామ పంచాయతీకి శానిటేషన్ పనులకు దేవస్థానం ఇస్తున్న నిధులను పెంచాలని సర్పంచ్ ఎస్.కుమార్‌రాజా దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణకు శనివారం వినతి పత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా రూ.6 లక్షలు మాత్రమే పంచాయతీకి ఇస్తున్నారని, పంచాయతీకి పన్నుల రూపేణా తక్కువ ఆదాయం వస్తోందన్నారు. దీంతో గ్రామాభివృద్ధికి ఇబ్బంది కలుగుతోందన్నారు. అన్నవరం దేవస్థానానికి రోజురోజుకూ యాత్రికుల తాకిడి వల గ్రామంలో శానిటేషన్ పనులు పెరుగుతున్నాయని, అందుకు తగ్గట్టుగా సిబ్బందిని పెంచుకోవాల్సి వస్తోందన్నారు. సిబ్బందిని నియమించ లేకపోతున్నామని, తద్వారా గ్రామంలో శానిటేషన్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిని బట్టి పంచాయతీకి దేవస్థానం ఇస్తున్న నిధులను రూ.15 లక్షలు ఇవ్వాలని కమిషనర్‌ను సర్పంచ్ కోరారు

ఓటర్ల సర్వే తనిఖీ

ప్రజాశక్తి-పెదపూడి

మండలంలోని సంపరలో ఓటర్ల జాబితా సర్వేను తహాశీల్దార్ సుభాష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇంటింటా సమగ్ర ఓటరు సర్వే నిర్వహించాలని, సర్వే పరిశీలన సక్రమంగా లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామనీ తహాశీల్దార్ హెచ్చరించారు. పూర్తిగా సమాచారం సేకరించిన వివరాలను రిజిస్ట్రేషన్ ద్వారా బుక్‌లో నమోదు చేసుకోవాలని, అదే సమయంలో అన్‌లైన్‌లో కూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఓటరు జాబితాలో వివరాలు ఉండేలా చూడాలని సూచించారు. బిఎల్‌డి శ్రీరామ్, టిడిపి ప్రతినిధి పలివెల బుజ్జి పాల్గొన్నారు.

కలుషిత నీటితో డయేరియా

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వాతావరణంలో మార్పు, కలుషిత నీరు, పులిసిన ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా వచ్చే అవకాశం ఉందని డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో డయేరియా నివారణ దినోత్సవంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాధారణ పరిస్థితుల్లో వచ్చే విరోచనాలు కాకుండా అతి తరచుగా వస్తే వైద్యులను సంప్రదించాలన్నారు. నీటితోపాటు లవణాలు, విటమిన్లు బయటకు పోతాయి గనుక పండ్లు అధికంగా తీసుకోవాలని డాక్టర్ సువర్ణ రాజు తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు


వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్

లోతట్టు ప్రాంతాల్లో ఎంఎల్ఎ అశోక్ పర్యటన

ప్రజాశక్తి - యానాం

యానాంలో వరద తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు ధవళేశ్వరం బ్యారేజికి వచ్చి చేరుతోంది. దీంతో వరద నీటిని భారీగా సముద్రంలోకి వదులుతున్నారు. జిఎంసి బాలయోగి వారధి వద్ద నీటిమట్టం 3.10 మీటర్లకు పెరిగింది. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి సంబంధిత అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత కనకాల పేట లంక భూమి కోతకు గురవడంతో అక్కడ పరిస్థితిని పరిశీలించారు. అనంతరం కురసాంపేట, అయ్యన్ననగర్, ఓల్డ్ రాజీవ్ నగర్, ఫెర్రీ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఎ అశోక్ సూచించారు. మోటర్లు పెట్టి నీరు తోడించాలని ఆదేశించారు.


పంట చేల్లోకి చేరిన వరద నీరు

పంట పొలాల్లోకి ప్రవేశించిన వరద నీరు

ప్రజాశక్తి - యానాం

స్థానిక దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్ 3 వద్ద నున్న ఎస్‌సి సొసైటీ భూముల వరి పండించే పంట చేల్లోకి వరద నీరు చేరింది. గత సంవత్సరం వరదల తాకిడికి జిఎస్పిసి సంస్థ నిర్మించిన గట్టు పూర్తిగా ధ్వంసం అవ్వడంతో అప్పటినుంచి అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఈ సంవత్సరం వచ్చిన వరదలకి పంట చేలలోకి పూర్తిగా వరద నీరు చేరిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రింగ్ బండ్ ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు కమిడి బాలయోగి, సబ్బతి శ్రీనివాసరావు, గిడ్ల వెంకన్న, దాసరి బుజ్జి డిమాండ్ చేశారు.

టిబి రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధిలో టిబి వ్యాధిగ్రస్తులకు ఏలేశ్వరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు మందులతోపాటు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఆరు నెలలుగా పోషకాలతో కూడిన పాలు, సోయాబీన్, చికీకలు, కందిపప్పు రాగి పిండి, కొమ్ము శనగలు తదితర పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు, అలమండ దుర్గాప్రసాద్, కోట శ్రీనివాస్ చక్రవర్తి, సతీష్, వైద్యాధికారి పాపారావు, ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కరరావు, సూపర్‌వైజర్ అనిల్ కుమార్ ఉన్నారు.


శారదా మున్సిపల్ స్కూల్ ఆవరణ ఇలా..

చిట్టడవిని తలపిస్తున్న పాఠశాల ఆవరణ

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలోని గొల్లపుంత రోడ్డులో ఉన్న శారదా మున్సిపల్ స్కూల్ ఆవరణ చిట్టడవిని తలపిస్తోంది. పాఠశాల్లో నాడు-నేడు పనులతో ఇసుక, సామగ్రి ఒకవైపు ఉండగా, మరోవైపు పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో విద్యార్థులు ఆటలాడు కునేందుకుకు ఉన్న వస్తువులు నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా కొన్ని వస్తువులు తుప్పు పట్టి పోతున్నాయి. దీనిపై ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించాలని, ఆవరణ శుభ్రం చేయడంతో పాటు, విద్యార్థులు ఆటలాడుకునేందుకు అనుగుణంగా ఆట వస్తువులను మరమ్మతులు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వడ్లమూరులో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

వడ్లమూరులో నిర్వహించిన గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారం కోసం మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం అధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కంటే వీర రాఘవరావు మాట్లాడుతూ ఈ పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ మురళి, గొల్లపల్లి దొరబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ నేత అరుణా అసఫ్ ఆలీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

స్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన అరుణ అసఫ్ ఆలీ విద్యావేత్త, రాజకీయ కార్యకర్త, ప్రచురణకర్త అని వాకర్స్ జిల్లా కోఆర్డినేటర్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అరుణ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన అరుణ ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో కూడా చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఇంక్విలాబ్ పత్రికకు సంపాదకత్వం వహించారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేశారన్నారు. పద్మ విభూషణ్, భారతరత్న వంటి పురస్కారాలను ఆమె అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

పుంత రోడ్డును అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-మండపేట


రాజీవ్ గృహకల్ప నుంచి కొత్తూరు వరకు ఉన్న పుంత రోడ్డు

ఏడిద గ్రామ శివారు కొత్తూరు ప్రజలకు మండపేట వెళ్లేందుకు దగ్గరగా ఉండే కొత్తూరు పుంత రోడ్డును అభివృద్ధి చేయాలని కొత్తూరు ప్రజలు వాహనదారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తూరు ప్రజలు మండపేట వెళ్లేందుకు మండపేట-ఏడిద మెయిన్ రోడ్డు నుంచి రావలసి ఉంటుంది. అయితే కొత్తూరుకు సమీపంలోనే పట్టణానికి చెందిన రాజీవ్ గృహకల్ప కాలనీ ఏర్పడడంతో స్థానిక పెద్దమ్మ తల్లి గుడి వద్ద నుంచి కాలనీ వరకు సిసి రోడ్డు వేశారు. నుంచి కొత్తూరు వరకు కూడా రోడ్డును అభివృద్ధి చేసినట్లయితే ఎంతో అనుకూలంగానూ దగ్గరగానే ఉంటుందని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రబలుతున్న కళ్లకలక

చిన్నారులపై అధిక ప్రభావం..

ప్రజాశక్తి-రామచంద్రపురం

వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి పలు వ్యాధులు ప్రబలుతున్నాయి. వాటిలో వైరస్ వల్ల వచ్చే కళ్ళకలక ఒకటి. ప్రస్తుతం ఇది చిన్నారుల్లోనూ అధికంగా వ్యాప్తి చెందుతుంది. కళ్ళ కలక సోకిన వెంటనే కళ్ళు ఎర్రబారి మంట పెడతాయి. కళ్ళకలక వ్యాధి నివారణకు ద్రాక్షారామ ఆరోగ్య కేంద్ర వైద్యులు సందీప్ నాయుడు ను వివరణ కోరగా వైరస్ వల్ల కళ్లకలక వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. ఇది సోకిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూపించుకోవాలని దీనికి అవసరమైన చుక్కల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కంటినీ నలపరాదని వ్యాధిగ్రస్తమైన కళ్లు నలిపితే కంటి లోపల దెబ్బ తినే అవకాశం ఉందన్నారు. తరచూ సబ్బుతో చేతులు, మొహం కడుక్కుంటూ విశ్రాంతి తీసుకోని, వైద్యులు సూచించిన చుక్కల మందులే వేసుకోవాలని వివరించారు. వైరస్ వల్ల సోకే ఈ కళ్ళకలక వ్యాధి వారం రోజుల్లో తగ్గుముఖం పడుతుందని ఆయన తెలియజేశారు.